పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివాకర, అధికారులు

పారిశుధ్య పనులను పర్యవేక్షించాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్, జూన్ 24 : ఉత్తమ గ్రామ పంచాయతీల గుర్తింపు కోసం అధికారులు పారిశుధ్య పనులను నిరంతరం చేపడుతూ పర్యవేక్షించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వచ్ఛ సర్వేక్షన్-2025 వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వేలో వెయ్యి మార్కులకు గాను 540 మార్కులు సాధించేందుకు అధికారులు గ్రామాల్లో 100 శాతం మరుగుదొడ్ల వినియోగం ఉండేలా చూడటంతో పాటు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. జిల్లాకు మంచి స్థానం లభించేందుకు అధికారులంతా సమష్టిగా కృషి చేసి అవార్డు దక్కేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీపీవో దేవరాజు, అధికారులు పాల్గొన్నారు. అలాగే వన మహోత్సవం కార్యక్రమంపై సీఎస్ రామకృష్ణరావు, మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా నుంచి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో వనమహోత్సవంపై రూపొందించిన ప్రణాళికను వివరించారు.

రైతు భరోసా కింద రూ.96 కోట్లు జమ..

జిల్లాలో మంగళవారం వరకు 78,347మంది రైతులకు రూ.96.63కోట్ల రైతు భరోసా జమ చేసినట్లు కలెక్టర్ దివాకర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెట్టుబడి సాయంతో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు.

టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి

ములుగురూరల్, జూన్ 24 : జిల్లా ప్రజలు ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. టూర్ ప్యాకేజీ పోస్టర్లను మంగళవారం ఆయన తన చాంబర్‌లో ఆర్టీసీ వరంగల్-2డిపో మేనేజర్ జ్యోత్స్నతో కలిసి ఆవిష్కరించారు. రామప్ప, బొగత, మల్లూరు ఒక్క రోజు సందర్శనకు రూ.530 టికెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రసిద్ధ శివ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట సందర్శనకు రెండు రోజుల ప్యాకేజీ కింద టికెట్ ధర రూ.2,300 ఉందన్నారు. కలెక్టర్ ఏవో రాజ్‌కుమార్, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, డీపీఆర్వో రఫిక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్ ఉన్నారు.

జ్యోతిర్లింగ యాత్రను వినియోగించుకోవాలి

తీర్థ యాత్రలకు వెళ్లే వారి కోసం రైల్వే శాఖ జ్యోతిర్లింగ యాత్ర ప్యాకేజీని ప్రవేశపెట్టిందని ఐఆర్‌టీసీ మేనేజర్ కిశోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 5 నుంచి 13వ తేదీ వరకు జరిగే యాత్రలో వివిధ పుణ్య క్షేత్రాలను రైలు మార్గం ద్వారా దర్శించుకునేందుకు ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 97013 60701 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మాట్లాడుతున్న హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు

తాత్కాలిక బస్టాండ్ నిర్మాణాన్ని ఆపాలి

ములుగు రూరల్, జూన్ 24 : హనుమాన్ ఆలయానికి చెందిన భూమిలో లక్ష్మీ నగర్ వద్ద ఆర్టీసీ అధికారులు నిర్మిస్తున్న తాత్కాలిక బస్సు షెడ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆలయ భూ పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం భూమిని సందర్శించి మాట్లాడారు. ములుగు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గీతమ్మ గడ్డ వద్ద ఎకరం భూమిని ఆలయానికి కేటాయించి అర్చకులు సుదర్శన్‌రావు, సింగరాచారి పేరుపై దేవర ఇనామ్ భూమిగా ఆలయ కైంకర్యాల కోసం కేటాయించారన్నారు. 2008లో ఆ భూమి నుంచి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు 500 గజాల భూమిని వారి వెంచర్లలోకి రోడ్డు మార్గం కోసం ఆక్రమించగా అప్పటి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పటి సబ్ కలెక్టర్ చర్యలు చేపట్టి భూమిని కాపాడినట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక బస్టాండ్ పేరుతో అధికారులు దగ్గరుండి ఆలయానికి చెందిన భూమిలో నిర్మాణాలు చేపట్టడం పద్ధతి కాదన్నారు. బస్సు షెడ్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఆలయ కమిటీ సభ్యులు గంద్రకోట కుమార్, చింతలపూడి భాస్కర్‌రెడ్డి, సిరికొండ బలరాం, కొత్త సురేందర్, ఇమ్మడి రాకేశ్‌యాదవ్, రాకేశ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఎల్కతుర్తి రాజన్న, పొడాల ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, టీబీ ముక్త్ భారత్, వైద్య కళాశాలల నిర్వహణ, భూ భారతి, ఎరువులు, విత్తనాల లభ్యత తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులు, కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన 48,651 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కరించేలా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా స్క్రీనింగ్ పెంచాలని, సంప్రదాయ పంటలకు బదులు పామాయిల్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన వన శాఖ అధికారులకు సూచించారు. డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నరేశ్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, డీఆర్డీవో బాలకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి సునీల్‌కుమార్, ఏడీఏ బాబు, ఆర్డీవో రవి పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రూ.136.94 కోట్లు జమ..

రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలోని 1,14,718 మంది రైతుల ఖాతాల్లో రూ.136,93,80,755 కోట్లు నేరుగా జమైనట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు.

సకాలంలో జీతాలు ఇచ్చి ఆదుకోండి

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : సకాలంలో జీతాలు ఇచ్చి తమను ఆదుకోవాలని సంచార పశు వైద్యురాలు అనుగ్ల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం గత ఏడాది 1962వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడిందని, ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సంచార పశు వైద్య సిబ్బంది రమేష్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

భూపాలపల్లిలో 3.9 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : జిల్లాలో మంగళవారం ఉదయం 8 గంటల వరకు 3.9 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మహదేవపూర్ మండలంలో 9.8 మి.మీ, పలిమెల 2.6, మహాముత్తారం 4.2, కాటారం 1.2, మల్హర్‌రావు 2.8, చిట్యాల 4, టేకుమట్ల 2.4, మొగుళ్లపల్లి 2.8, రేగొండ 9.2, గణపురం 2.4, భూపాలపల్లి మండలంలో 2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

రైతులతో సీఎం ముఖాముఖి

గోవిందరావుపేట/ గణపురం/ కాటారం/ఏటూరునాగారం, జూన్ 24 : హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో మంగళవారం ముఖాముఖి నిర్వహించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, గణపురం మండలకేంద్రంలోని రైతుల వేదికలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, కలెక్టర్ రాహుల్‌శర్మ, కాటారం మండలంలోని కాటారం, రేగులగూడెం వ్యవసాయ శాఖ క్లస్టర్ల రైతు వేదికల్లో ఏడీఏ శ్రీపాల్ హాజరై ముఖాముఖిలో పాల్గొన్నారు.

ఓసీ-3లో నిలిచిన పనులు

గణపురం, జూన్ 24 : నాలుగు రోజుల్లో ఓసీ-3లో ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని చెప్పిన సింగరేణి అధికారులు మాట తప్పడంతో మంగళవారం పనులు నిలిపివేశారు. గణపురం మండలం పరశురాంపల్లి ఓసీ-3లో ఎస్‌వీఈసీ కంపెనీ ఆధ్వర్యంలో సుమారు 600మంది వివిధ కేటగిరీల్లో పని చేస్తున్నారు. సింగరేణి సంస్థ ఓసీ త్రీ ఎస్‌వీఈసీ కంపెనీకి దాదాపు రూ.4కోట్లు బకాయిలు ఉండగా బిల్లులు సకాలంలో చెల్లించనందుకు కంపెనీ గత సోమవారం పనులు నిలిపివేసింది. దీంతో సింగరేణి అధికారులు కంపెనీ ప్రతినిధులతో సమావేశమై శనివారం వరకు పాత బిల్లులు మొత్తం చెల్లిస్తామనిహామీ ఇవ్వడంతో తిరిగి పనులు ప్రారంభించారు. కాగా, శనివారం వరకు సింగరేణి సంస్థ రావాల్సిన డబ్బులు కాకుండా ఇతర బిల్లులు చెల్లించారు. దీంతో కంపెనీ ప్రతినిధులు వోల్వో డ్రైవర్లు కొంతమందికి జీతాలు చెల్లించారు. మిగతా 60 శాతం మందికి జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు పనులు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి అధికారులు మాట తప్పిన నేపథ్యంలో ప్రస్తుతం పనులు నిలిపి వేస్తున్నట్లు వోల్వో డ్రైవర్ యూనియన్ నాయకులు తెలిపారు.

అందుబాటులో ఎరువులు

వెంకటాపురం(నూగూరు), జూన్ 24 : మండలకేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో అందుబాటులో ఎరువులు ఉన్నట్లు సంఘం అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు తెలిపారు. డీఏపీ, యూరియా పీఏసీఎస్ కార్యాలయం వద్ద అమ్మడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులు కార్యాలయాన్ని సంప్రదించాలనారు.

పోలీసులు పనితీరు మెరుగుపర్చుకోవాలి

ములుగు ఎస్పీ శబరీశ్

మాట్లాడుతున్న ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్

ములుగురూరల్, జూన్ 24 : పోలీస్ అధికారులు తమ పనితీరును మెరుగు పర్చుకోవాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ అన్నారు. మంగళవారం ఆయన జాకారం డీటీసీలో పోలీస్ డ్యూటీ మీట్‌ను ప్రారంభించి మాట్లాడారు. డ్యూటీ మీట్‌లతో పోలీసుల పనితీరు మెరుగుపడుతుందన్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లలో పాల్గొని ప్రతిభ కనబర్చాలని అన్నారు. నేరపరిశోధనలో భాగంగా పోలీసులకు అవసరమ్యే పరిజ్ఞానం డ్యూటీ మీట్‌లలో లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ కిశోర్‌కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐలు సురేశ్‌కుమార్, రవీందర్, స్వామి, సంతోశ్‌కుమార్, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పాఠశాలలో మంగళవారం డీఎస్పీ రవీందర్, సీఐ సురేశ్, ఎస్సై రామకృష్ణ విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి మంచి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

ఏటూరునాగారం, జూన్ 24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ విభాగంలో శిక్షణ పొందిన డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. అపాయింట్ మెంటు లెటర్లు పొందిన వారు ఉద్యోగాల్లో జాయిన్ అయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ ఫాతిమా, మెంటర్ రమేశ్, అధ్యాపకులు వెంకటయ్య, జ్యోతి, భాస్కర్, సుమలత, జీవవేణి, అభిలాష తదితరులు పాల్గొన్నారు.

పాతవారినే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

కృష్ణకాలనీ, జూన్ 24: సింగరేణిలో పదేండ్లుగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌ను తీసేయాలనే కుట్ర జరుగుతున్నదని, కొత్త కాంట్రాక్టర్ తిరిగి 47 మందిని విధుల్లోకి తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెబోయిన వెంకన్న, బ్రహ్మానందం సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ, సీఎం పర్చేస్ శ్రీనివాసరావు, సీఎం పర్సనల్ కవితా నాయుడుకు వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్ర కమిషన్ సభ్యుడు సంజీవ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

ములుగులో కురిసిన వర్షం

ములుగురూరల్, జూన్ 24 : ములుగు జిల్లా కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం, సాయంత్రం వర్షం కురిసింది. వానకాలం ప్రారంభమైన ప్పటి నుంచి వర్షాల కోసం ఎదురు చూసిన రైతులు ప్రస్తుతం కురిసిన వర్షంతో కుదుటపడ్డారు. ఇదే రీతిలో వర్షాలు పడితే రైతులు సాగు సమాయత్తం కానున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కృష్ణకాలనీ, జూన్ 24 : కేటీకే వన్ ఇంక్లైన్‌లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ డిమాండ్ చేశారు. ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించగా రమేశ్ హాజరై మాట్లాడారు. మ్యాన్ రైడింగ్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల క్యాప్ లైట్స్, ఎక్స్ ప్లోడర్స్, ఫిల్టర్ బెడ్ రిపేర్, తాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ ఫిట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజెపెల్లి సుధాకర్ రెడ్డి, జీ శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జిలు, కార్మికులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ములుగురూరల్, జూన్ 24 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే మల్లేశం అన్నారు. మంగళవారం ఆయన మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటే మంచి పౌరులుగా ఎదిగే అవకాశం ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, అధ్యాపకులు కవిత, సరిత, సోమన్న, జగదీశ్, నాగమణి, శిరిష, రాధిక, అనిల్‌కుమార్, విజిత, ఉదయశ్రీ, తేజులత, శ్రీను, మౌలానా, నవీన్, రమేశ్, లక్ష్మి, ఐలయ్య, శరీఫా, రామచందర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రబలుతున్న జ్వరాలు

వైద్యం కోసం ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్న పల్లెవాసులు

కూర్చునే సెలైన్ ఎక్కించుకుంటున్న మహిళలు

మంగపేట, జూన్ 24 : గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరాలు తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి క్యూకడుతున్నారు. మండలంలోని మల్లూరులో రెండు మూడు రోజులుగా జ్వర పీడితుల సంఖ్య పెరిగింది. స్థానికంగా ఉన్న ఓ ఆర్ఎంపీ వద్ద మంగళవారం రాత్రి 8:30 గంటల సమయంలో వైద్య చికిత్స తీసుకున్నారు. ఒకేసారి చాలా మంది రావడంతో వారిని కూర్చోబెట్టే సెలైన్ బాటిల్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికంగా సరైన వైద్యం అందుబాటులో లేకపోవడంతో ఏటూరునాగారం, పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, భద్రాచలం వంటి పట్టణాల్లోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో పేదలు, సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మల్లూరుతో పాటు జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న గ్రామాల్లో అత్యవసరంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

పలిమెల/ మహాముత్తారం, జూన్ 24 : పలిమెల, మహాముత్తారం మండలాల్లో పలు బాధిత కుటుంబాలను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. పలిమెల మండల బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి సారయ్య తండ్రి ఎర్రయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి పోచమల్లు భార్య భాగ్యలక్ష్మి, జనగామ రాజాబాపు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మహాముత్తారం మండలం మీనాజీపేట, కోనంపేటలో పిల్లి లక్ష్మి, కోరండ్ల ప్రమీలమ్మ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వజీనపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ యువజన నాయకుడు జక్కు రాకేశ్, పార్టీ పలిమెల, మహదేవపూర్ మండలాల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, లింగంపల్లి శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, నాయకులు అలింఖాన్, ప్రకాశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మారెడ్డి, అనిల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి ఉన్నారు.

జయశంకర్ పార్కులోని సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, జూన్ 24: సుభాష్‌కాలనీ జయశంకర్ పార్కులోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన పార్కును సందర్శించి పార్కులో తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పార్కులో చిన్న పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు వ్యాయామం చేయడానికి ఏర్పాటు చేసిన వస్తువులు పాడయ్యాయని, వెంటనే వాటిని తీసివేసి కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పార్కులో ఓపెన్ జిమ్‌నేజీ ఉండడం వల్ల వాసనతో వాకర్లు ఇబ్బందులు పడుతున్నందున దానిని అండర్‌గ్రౌండ్ జిమ్‌నేజీగా మారుస్తామన్నారు. క్యాంటీన్‌ను వినియోగంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రైతులను మోసం చేసినందుకా సంబురాలు?

తాడ్వాయి, జూన్ 24 : రుణమాఫీ, రైతు బంధు, ఎరువుల కొరతతో రైతులను మోసం చేస్తూ ఇబ్బందులకు గురిచేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రైతులను రాజు చేయడమే లక్ష్యంగా వరి నాట్లకు ముందుగా రైతు బంధు ఇస్తే నేడు కాంగ్రెస్ ఓట్లకు ముందు రైతుబంధు ఇస్తుందని ఎద్దేవా చేశారు. 18నెలల కాలంలో రైతులకు ఏం చేశారని సంబురాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్ని రకాల పంటలకు బోనస్ ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకే బోనస్, రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తానని బ్రోకర్ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు.

ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్

ఇసుక లారీలతో జామ్ అయిన ట్రాఫిక్

వెంకటాపురం(నూగూరు), జూన్ 24 : మండలంలోని వీరభద్రవరం, టేకులబోరు వద్ద మంగళశారం ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రతీ రోజు ఎక్కడో ఒక చోట లారీలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భారీ సంఖ్యలో వెంకటాపురం మండలం మీదుగా హైదరాబాద్‌కు వెళుతున్నాయి. దీంతో మండలంలోకి పెద్ద సంఖ్యలో ఇసుక లారీలు వస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఇసుక లారీలు ఉండటంతో పయాణికులు తీవ్ర ఇబ్బందులు పుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక లారీలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రగ్స్ నియంత్రణలో భాగస్వాములు కావాలి

ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ, సీఐ, ఎస్సై

ఏటూరునాగారం, జూన్ 24 : గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నియంత్రించాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల దృష్టి భవిష్యత్ లక్ష్యంపై మాత్రమే ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు. యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలు, గంజాయి అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. డ్రగ్స్ ఉపయోగించిన విక్రయించినా, సరఫరా చేసిన కఠిన తరమైన శిక్షలు ఉంటాయని, చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను 10 నుంచి 20 సంవత్సరాల వరకు కఠిన తరమైన శిక్ష పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 26న నిర్వహించే యాంటీ డ్రగ్స్ డేలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం, మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణ, వాటిని వాడితే వచ్చే అనర్థాలకు సంబంధించిన పోస్టర్లను అవిష్కరించారు. సమావేశంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి

కాటారం, జూన్ 24 : తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన టీపీఎఫ్ నాయకులతో కలిసి రాష్ట్ర మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 29, 30వ తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే మహా సభలకు టీపీఎఫ్ నాయకులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి, ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి, సూర్యశంకర్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పడాలి

భూపాలపల్లి రూరల్, జూన్ 24: సంవత్సర పాఠ్య ప్రణాళికను అనుకరిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడాలని డీఈవో రాజేందర్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో సోషల్ ఫోరం ఆధ్వర్యంలో టీచర్ డైరీ, సంవత్సర పాఠ్య ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉన్న వర్కింగ్ డేస్‌ను దృష్టిలో ఉంచుకొని సంవత్సర పాఠ్య ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఎంవో రమేశ్, ఏఎంవో లక్ష్మణ్, క్వాలిటీ కో-ఆర్డినేటర్ రాజగోపాల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అఫ్రోజ్, లక్ష్మీప్రసన్న, సోషల్ ఫోరం అధ్యక్షుడు పోతర్ల సతీశ్, ప్రధాన కార్యదర్శి రాందన్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

కన్నవారి కలలు సాకారం చేయాలి

మహాముత్తారం, జూన్ 24 : పిల్లలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు అనేక కష్టాలు ఎదుర్కొనే తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నార